



## శ్రీ ప్రణవ పీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని

## బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు

# కుజస్తోత్రమ్ (ఋణవిముక్తి)

శ్రీ మాత్రే నమః

**ఋణగ్రస్తస్య ఋణవిమోచనార్థం అంగారకస్తోత్ర మంత్రః**

స్కంద ఉవాచ

ఋణగ్రస్తనరాణాంతు ఋణముక్తిః కథం భవేత్

బ్రహ్మోవాచ

వక్ష్యేహం సర్వలోకానాం హితార్థం హితకామదమ్

శ్రీ అంగారకమహామంత్రస్య శ్రీ గౌతమ ఋషిః అనుష్టుప్ఛందః

అంగారకో దేవతా మమ ఋణ విమోచనార్థే జపే వినియోగః

ధ్యానం

రక్తమాల్యాంబరధరః శూలశక్తి గదాధరః |
చతుర్భుజో మేషగతో వరదశ్చ ధరాసుతః ||
మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తా ధనప్రదః |
స్థిరాసనో మహాకాయో సర్వకామఫలప్రదః ||
లోహితో లోహితాక్షశ్చ సామగానాం కృపాకరః
ధరాత్మజః కుజో భౌమో భూమిదో భూమినందనః ||
అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారకః |
హృష్టేః కర్తాచ హర్తాచ సర్వదేవైశ్చ పూజితః ||

ఫలశ్రుతి

ఏతాని కుజనామాని నిత్యం యః ప్రయతః పఠేత్ |
ఋణం నజాయతే తస్య ధనం ప్రాప్నోత్యసంశయః ||
అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల |
నమోస్తుతే మమా శేషఋణం ఆశు వినాశయ ||
రక్త గంధైశ్చపుష్పైశ్చధూపదీపైః గుడోదనైః |

https://www.youtube.com/watch?v=Ij6aTtQF42Y&feature=youtu.be

మంగళం పూజయిత్వాతు మంగళాహని సర్వదా ||

ఏకవింశతినామాని పఠిత్వాతు తదంతికే |

ఋణరేఖాః ప్రకర్తవ్యా అంగారేణ తదగ్రతః ||

తాశ్చ ప్రమార్జయేత్పశ్చాత్ వామపాదేన సంస్పృశన్

<u>మూలమంత్రం</u>

అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల |

నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ ||

ఏవం కృతే న సందేహో ఋణం హిత్వాధనీ భవేత్ |

మహతీం శ్రియ మాప్నోతిః అపరో ధనదోయువా ||

<u>అర్ఘ్యం</u>

ఇప్పుడు కాసిని చేతిలోకి నీళ్ళు తీసుకుని అనగా ఎడమ చేతితో ఉద్ధరిణె పట్టుకుని కుడి చేతిలోకి నీళ్ళు తీసుకుని తెల్లని లేదా కుంకుమ కలిపిన ఎఱ్ఱని అక్షతలు ఈ నీళ్ళతో పాటు పళ్ళెంలో వదిలివేయవలెను. నీళ్ళు వదిలేప్పుడు ఈ క్రింది శ్లోకమును చదువుకోవలెను.

భూమిపుత్ర మహాతేజ స్స్వేదోద్భవ పినాకినః |

ఋణార్తస్త్వాం ప్రపన్నోస్మి గృహాణార్ఘ్యం నమోస్తుతే ||

ఇలా తెల్ల అక్షతలు కానీ, కుంకుమ కలిపిన అక్షతలు కానీ నీళ్ళతో పాటు పళ్ళెములో విడిచిపెట్టి రెండు అక్షతలు శిరస్సున వేసుకోవలెను. ఆ నీళ్ళు మధ్యవేలు, ఉంగరమువేలు ఈ రెండు వేళ్ళతో తాకి ఆ తాకిన తడితో కుడికన్ను ఆ తరువాత ఎడమకన్ను తుడుచుకోండి. సకల ఋణాలనుండి విముక్తి పొందండి. ఇదే కాకుండా నవగ్రహాలలో మహాద్భుతమైన శక్తి కలిగినవాడు, బలవంతుడైన కుజునికి సంబంధించిన మరొక కింది శ్లోకం కూడ జపం చేసుకోండి.

ఇతి అంగారక (కుజ) స్తోత్రం సంపూర్ణమ్

శ్లో॥ ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభం |

కుమారం శక్తి హస్తం తం మంగళం ప్రణమామ్యహం ||

<u>ఫలశ్రుతి</u>

మానవులై పుట్టాక ఏదో ఒక ఋణం మనలను పట్టి పీడిస్తూ ఉంటుంది. ఋణ సంబంధమైన విముక్తి అంత తేలిక కాదు. అందునా ధనసంబంధమైన ఋణాలు మానవులని బాగా పట్టి పీడిస్తుంటాయి. ఇతరులు మనకు అప్పు ఉండి ఆ అప్పు తీర్చకపోయినా, మనం ఇతరులకు ఇవ్వవలసిన సొమ్ము ఇవ్వలేకపోయినా ఈ రెండు రకాల ఋణాల నుండి విముక్తి పొందడానికి భక్తి శ్రద్ధలతో ఈ కుజస్తోత్రమును పారాయణ చేయమని సాక్షాత్తూ బ్రహ్మదేవుడు కుమారస్వామికి చెప్పాడు. అందువలన ఈ స్తోత్రాన్ని తప్పక భక్తి శ్రద్ధలతో పారాయణ చేసుకున్నా, విన్నా సకల ఋణాలూ తొలగిపోతాయి. అందునా మంగళవారమునాడు ఈ దివ్య స్తోత్రాన్ని పారాయణ చేసుకున్నా లేక విన్నా, తక్షణం ఋణ విముక్తి అవుతుంది.

*****సమస్త లోకాః సుఖినో భవంతు*****

https://www.youtube.com/watch?v=Ij6aTtQF42Y&feature=youtu.be